కర్నూలు । నంద్యాల
వార్త
1 సెప్టెంబర్ 2025 సోమవారం పేజీలు 4

# అశేష భక్తజనం మధ్య నిమజ్జనానికి తరలిన గణపయ్యలు

**నందికొట్కూరు,ఆగష్టు 31, ప్రభాతవార్త:**
పట్టణంలో మండపాలలో వెలసిన గణపయ్యలు భక్తులచే అత్యంత వైభవంగా 5రోజులు విశేష పూజలు అందుకొని ఆదివారం దాదాపు 80 విగ్రహాలు అశేష భక్తజనుల మధ్య నిమజ్జనానికి తరలి పోయారు. నిమజ్జనం సంధర్భంగా ఉదయం నుండే భక్తులు మండపాల వద్ద స్వామివార్ల అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండపాలకమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని సాయిబాబపేటలో, కోటవీధిలో కొలువు దీరిన విగ్రహాలు భక్తులను విశేషంగా అకట్టుకున్నాయి. మధ్యాహ్నం రెండు గంటలకు మండపాల నుండి పట్టణ పురవీధుల గుండా ఊరేగిపుగా పటేల్ సెంటర్‌లో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకగా భక్తులకు బైబై చెబుతు జూపాడుబంగ్లా కె.సి.కెనాల్ వద్ద జైబోలో గణేష్ జైబోలో గణేష్ అంటూ నినాదాల మధ్య స్వామివారు నీట మునిగారు. నిమజ్జనం పురష్కారించుకొని ఎలాంటి సంఘటనలు జరగకుండా ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ ఆదేశాల మేరకు పట్టణ సి.ఐ. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం, ఎస్సైలు చంద్రశేఖర్, సురేషబాబు పర్యవేక్షణలో భారీగా పోలీసు భంధోబస్తు నిర్వహించారు. ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం జరగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



## శబాష్ పురంలో విష జ్వరాలతో చిన్నారి మృతి

- వెంటాడుతున్న విష జ్వరాలు
- దోమల నివారణకు చర్యలు శూన్యం





**తుగ్గలి,ఆగష్టు 31,ప్రభాతవార్త:**
తుగ్గలి మండలం పగిడిరాయి పిహెచ్‌సి హాస్పటల్ పరిధిలోని శబాష్‌పురం గ్రామంలో బి.లిఖిత అనే ఆరేళ్ళ చిన్నారివిష జ్వరాల బారిన పడి రక్త కణాలు తగ్గిపోయి రెండుల క్రితం మృత్యువాత పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిది. చిన్నారి మృతితో ఆ కుటుంబంలో విషాదాన్ని మిగిల్చింది. అభం శుభం తెలియని చిన్నారి విష జ్వరాల బారిన అకాలమృతి చెందిన వైద్య సిబ్బంది, పంచాయితీ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే విష జ్వరాలు ప్రభలుతున్నాయని గ్రామస్తుల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. దోమల కాటు బారిన పడి జ్వరాలతో రోజురోజుకు మండల ప్రజలు హాడలెత్తిపోతున్నారు. వాతావరణంలో మార్పులతో పాటు పలుచోట్ల కలుషిత నీరు, అధికారుల అలసత్వం కారణంగా గ్రామాలలో పారుశుధ్యంలోపించి దోమల కాటుకు గురైన చిన్న పెద్ద తేడాలేకుండా వైరల్ ఫివర్ మంచాన పడుతు ఉక్కిరి బుక్కిరి అవుతున్నారు. ఇటీవలే కురిసిన వర్షాలకు గ్రామాలలో పారిశుధ్యం పరిస్థితి అధ్వన్నంగా తయారైంది. కాలువలలో మురికి నీరు చేరి దోమలు పెరిగి విలయతాండం చేస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. దీనిని ఆసరగా చేసుకొని ఆర్.ఎం.పి.లు, ప్రైవేట్ అస్పత్రులలో భాధితుల నుండి భారీగా నిలువు దోపిడి చేస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందక అప్పులు చేసి ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. కావున ఇప్పటికైన సంభంధిత అధికారులు, వైద్యులు స్పందించి పారిశుద్యం పనులు చేపట్టి గ్రామస్తులను విష జ్వరాల బారి నుండి కాపాడాలని పలువురు కోరారు.

## అంగరంగ వైభవంగా.. గణనాథుడి నిమజ్జనం..!

- చిన్న చెరువులో 600వరకు విగ్రహాలు నిమజ్జనం
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా..

పోలీసు బందోబస్తు








**నంద్యాల టెక్కె, 31 ఆగస్టు, ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లా కేంద్రంలో గణనాధుడి నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా కేంద్రంలో ఐదు రోజులు పాటు పూజలందుకున్న గణేశుడికి వీడ్కోలు చెబుతూ నిర్వహించిన నిమజ్జన కార్యక్రమం లో పెద్దఎత్తున ప్రజలు తరలి వచ్చి గణనాధుడికి వీడ్కోలు పలికారు.మొదటగా కలెక్టరేట్‌లో కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని నంద్యాల చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన వినాయక ఘాట్ వద్ద నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డీ.ఫరూక్, కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అధిరాజ్ సింగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా మత సామరస్యానికి ప్రతీక లాంటిదని గణేష్ నిమజ్జన కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడం ఎంతో శుభప్రదం అన్నారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో అన్ని మతాల వారు కలిసి మెలిసి పాల్గొనడం సంతోషంగా ఉందని 600వరకు విగ్రహాలు నిమజ్జనం చేసే అవకాశం ఉందని తెలిపారు. ఎస్పీ అధిరాజ్ సింగ్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి వినాయక్ ఘాట్ వద్ద నిమజ్జనం చేశారు. నంద్యాలలోని ప్రధాన వీధులలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించి వాహనాల్లో గణేషుడుని ఊరేగిస్తూ సంజీవనగర్, బొమ్మలసత్రం, శ్రీనివాసనగర్, ఆత్మకూరు బస్టాండు మీదుగా చిన్నచెరువు వరకు చేరుకుని వినాయక ఘాట్ గణనాధుడిని నిమజ్జనం చేశారు. నిమజ్జనోత్సవం సందర్భంగా పట్టణంలోని వినాయక మండపాల వద్ద నిర్వాహకులు భోజన వసతితోపాటు ఫలహారాలు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. రాత్రి పొద్దు పోయే వరకు జరిగిన నిమజ్జన కార్యక్రమంలో చిన్నారులు, యువత భారీఎత్తున పాల్గొని రంగులు చల్లుకుంటూ టపాసులు పేల్చుతూ, నృత్యాలు చేస్తూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటలో

## ఆదోనిలో గణేష్ నిమజ్జనంను.. పరిశీలించిన జిల్లా ఎస్పీ

: భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లాఎస్పీ



**కర్నూలు ఆగస్టు 31 ప్రభాతవార్త ప్రతినిధి:**
ఆదోని లో ఆదివారం గణేష్ నిమజ్జనం జరుగుతున్న చిన్న హరి వ్హాణ దగ్గర ఉన్న ఎల్లెల్సీ కెనాల్ ను , నిమజ్జనం శోభా యాత్రను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం పరిశీలించారు. భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జనం సజావుగా సాగేలా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఆదోనిలోని ముఖ్యమైన కూడళ్లు, రహదారులలో పర్యటించి పోలీసు అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. వినాయక నిమజ్జనం పూర్తీ అయ్యేవరకు అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతర శాఖ అధికారుల సమన్వయంతో నిమజ్జనం కార్యక్రమ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన ఘట్టాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు డిఎస్పీలు హేమలత, భార్గవి, ఉపేంద్రబాబు, సిఐలు తేజోమూర్తి, కేశవరెడ్డి, శ్రీరామ్, రామాంజులు, ఆర్ ఐ జావేద్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు వేణుగోపాల రాజు, ఖాజావలి మరియు పోలీసు సిబ్బంది ఉన్నారు.



## గంగమ్మ ఒడికి.. గణపయ్యలు



**ఆదోని ఆగస్టు 31 ప్రభాత వార్త**
ఆదోని లో ఐదువ రోజు ఆదివారం వినాయక నిమజ్జనోత్స వాన్ని, వినాయక ఉత్సవ కమిటీలు, ప్రతిమలఏర్పాటుతో పాటుగా వైభవోపేతంగా జరిగింది. ఐద రోజులా పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి గంగమ్మ వాడికి గణనాథుడుకి బాయ్ బాయ్ లంబోదర అంటూ భక్తులు వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదోని పట్టణంలో విశ్వహిందూ పరిషత్ లోని వినాయకుడి నిమజ్జనం నిర్వహించారు. ఏ కదంతుడికి ఉదయాన్నే నైవేద్యాలు సమర్పించి, అర్చకుల పూజలు నిర్వహించి, భక్తులకు దర్శన భాగ్యాన్ని కలిగించారు. భక్తులు కాయ, కర్పూరాలు సమర్పించి, అర్చకుల నుండి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులు ఏర్పాటు చేసుకున్న ట్రాక్టర్లు, టాటా ఏసీలు, మినీ లారీలలో స్వామి వారి ప్రతిమలను ఉంచి, నిమజ్జనఉత్సవం నిర్వహించడం, నిమజ్జనానికి తరలుతున్న స్వామికి నివాసాలప్రజలు కాయ కర్పూరాలు సమర్పించారు. దారి పొడుగునా యువ తరంగులు చల్లుకుంటూ, డప్పు వాయిద్యాల మోతలకు అడుగులు వేస్తూ, చిందులు వేశారు. దారి పొడుగునా కోలా హలం, డప్పులకు భక్తులు అడుగులు ఎంతగానో అలరించాయి. గణపయ్య మండపాల వద్ద సాంస్కనిత్య కార్యక్రమాలు, అన్నదానం కార్యక్రమం జరిగింది. చిన్నారులు కలశం తో స్వామి వారి ఊరేగింపు లో పూర్తి. మహిళలు నృత్యాలు పలువురి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఎల్లెల్సీ కాలు వనందు గణపయ్య లను నిమజ్జనంతో భక్తితో భక్తులు జరిగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.







## మార్క్ ఫెడ్ ద్వారా.. ఉల్లి కొనుగోలు

: క్వింటాలుకు రూ.1200 ధర ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







**కర్నూలు, ఆగస్టు 31, ప్రభాతవార్త :**
మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాల్ రూ. 1200 లకు రాష్ట్ర ప్రభుత్వం ఉల్లిని కొనుగోలు చేస్తుందని, అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఆదివారం మార్కెటింగ్, హార్టికల్చర్, మార్క్ ఫెడ్, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ తదితరులతో ఉల్లి కొనుగోలు అంశం పై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు నుండి మార్క్ ఫెడ్ ద్వారా మార్కెట్ యార్డ్ లో ఉల్లి కొనుగోలు ప్రారంభించాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు... ప్రస్తుతం ఉల్లి నిల్వలు ఎంత ఉన్నాయి? రేపు, ఎల్లుండి ఎంత రావచ్చు? అని కలెక్టర్ మార్కెట్ యార్డ్ సెక్రెటరీ ని ఆరా తీశారు? ఈరోజు 110 క్వింటాల్ లు మాత్రమే ఉందని, దీనిని రైతులు గ్రేడింగ్ చేసుకుంటున్నారని, రేపు 1200 నుండి 1500 క్వింటాల్.ల వరకు మార్కెట్ యార్డ్ కు ఉల్లి రావచ్చని మార్కెట్ యార్డ్ సెక్రెటరీ కలెక్టర్ కి వివరించారు.. ఈరోజు ఉన్న ఉల్లి నిల్వ లను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్క్ ఫెడ్, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ లను ఆదేశించారు. రైతు బజార్ లకు కూడా తరలించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ లో డ్యామేజ్ అయిన ఉల్లి వెరైటీ ఎంత ఉందని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆరా తీశారు? ప్రస్తుతం వర్షాలు రాకపోతే డ్యామేజ్ ఏమి ఉండదని, మంచి నాణ్యత ఉంటుందని ఉద్యాన శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. ఉల్లిని డ్రై చేసుకున్న తర్వాతే మార్కెట్ యార్డ్ కు తరలించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. కర్నూలు మార్కెట్ యార్డ్ మాత్రమే కాకుండా పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు, కోసిగి ఏఎంసి లలో కూడా ఉల్లి ఆరబెట్టే విధంగా రైతులకు సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు...అదే విధంగా రెవెన్యూ, హార్టికల్చర్, మార్క్ ఫెడ్ , మార్కెట్ యార్డ్ సెక్రెటరీ లతో టీంలు ఏర్పాటు చేసి ఉల్లి కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

## చదువులు బారెడు..జీతాలు జానెడు..!

- యం.బి.బి.ఎస్, ఎం.టెక్, బి.టెక్ సహా వేలల్లో జీతాలు
- విద్యార్హతకు తగ్గ ఉద్యోగాలు రాక లక్షల్లో నిరుద్యోగులు.
- కార్పోరేట్ కంపెనీల దోపిడి,ఇష్టారాజ్యం .
- ప్రభుత్వాలేమో నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం



**ఉన్నత చదువు చదివితే ఉన్నత ఉద్యోగాల్లో లక్షలు జీతాలు వస్తాయని ఆశించిన యువతకు నిరాశే ఎదురవుతుంది. తాము చదివిన చదువులకు వస్తున్న జీతాలకు పొంతన లేకుండా పోతుంది. లక్షలు, కోట్లు వెచ్చించి విద్యనభ్యసించి కొలువుల్లో చేరాక నెలకు వేలలో జీతాలు ఇస్తామని ఆఫర్ లెటర్లు ఇవ్వటంతో నివ్వెరపోతున్నారు నిరుద్యోగులు . అంతకు మించిన అవకాశాలు లేక గత్యంతరం లేక ఉద్యోగాల్లో చేరిపోతున్నారు. నిరుద్యోగులుగా ఉండి తల్లితండ్రులకు భారం కావటం ఇష్టం లేక మనసు కష్ట పెట్టుకుని మరీ చేరుతున్నారు. ఏదో ఒక ఉద్యోగం ఉంటే భవిష్యత్తులో పెళ్ళి అయిన చేయవచ్చని తమ బిడ్డలకు తల్లి తండ్రులు సర్ది చెప్పాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.**


**కర్నూలు ఆగష్టు 31ప్రభాతవార్త ప్రతినిది:**
ఎంతో మంది ఏ ఉద్యోగం రాక సతమతం అవుతున్నారు. భవిష్యత్తుపై ఆందోళనగా ఉన్నారు.ఈ పరిస్థితుల్ని యం.బి.బి.ఎస్, యం.టెక్, ఏం ఫార్మ్, బి ఫార్మ్, ఎం బిఎ. నర్సింగ్, జి ఎన్ ఎం, ఏ ఎన్ ఎమ్, స్టాఫ్ నర్సు, ఐ టి ఐ., డిగ్రీ, ఇంటర్, పదోతరగతి వంటి ఉన్నత చదువులను కింది స్థాయి విద్యనభ్యసించిన పట్టా హోల్డర్స్ నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటున్నారు. పై చదువులు చదివిన వారి పరిస్థితులు ఒక ఎత్తైతే, ఐటిఐ, డిగ్రీ, ఇంటర్, పదోతరగతి చదివి భయటపడిన వారి పరిస్థితి మరీ దారుణంగ ఉంది, యం.బి.బి.ఎస్ చదివిన ఒకటో తరగతి నుండి ఇంటర్ ఆతర్వాత ఎంసెట్ కోచింగ్ లు తర్వాత ర్యాంకులు రాకపోతే పేమెంట్ సీట్లు కోట్లల్లో కొనాల్సి వస్తుంది. ఒకటో తరగతి నుంచి యం.బి.బి.ఎస్ పూర్తయ్యే సరికి అన్ని ఖర్చులు కలుపుకుని కనీసం లో కనీసం అంటే 3 నుంచి 5 కోట్లు ఖర్చు అవుతుంది. ఆ తర్వాత ఏదైన ఒక పి.జి చేయక పోతే యం.బి. బి. స్ కు విలువ లేదు. ధనవంతులైతే తమ బిడ్డలను కోట్లు కోట్లు డొనేషన్లు కట్టి చేరుస్తున్నారు. అదే పేద మధ్య తరగతి వర్గాల వారు తమ చదువును నిలిపివేసి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరి పోతున్నారు. ఈ ఆస్పత్రుల్లో 30 నుంచి 50 వేలకు మించి జీతాలు ఇవ్వటం లేదు. తమ జీతాలను పెంచమని ఆడిగే పరిస్థితులు అక్కడ ఉండవు. కోట్లు ఖర్చు పెట్టి చదవిన చదువుకు వచ్చె జీతానికి పొంతన లేకుండా పోయింది. అయితే డాక్టరుగా ఏదో ప్రైవేట్ క్లినిక్ లు పెట్టుకొని సంపాదించుకునే అవకాశం ఉంది. అయితే సొంతంగా క్లినిక్స్ పెట్టాకొవడానికి మరింత పెట్టుబడి అవసరం ఇప్పటికే ఖర్చు పెట్టిన డబ్బులకు పావలా సైతం వడ్డీ రావడం లేదు లేకపోతే సినియారిటి పెరిగే కొద్ది జీతాలు పెరిగే అవకాశాలున్నాయి. కొంతకాలానికైనా ప్రభుత్వ ఆస్పతుల్లో ప్రభుత్వ డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లుగ నియమితులయ్యే పరిస్థితి ఉంది. అలాగే ఆప్తలమిస్టులు, కంటి, పంటి డాక్టర్లు చాలీ చాలనీ జీతాలకు ప్రవేట్ ఆస్పత్రుల్లో, క్లినిక్లలో పని చేయాల్సి వస్తుంది. హోమియోపతి, ఆయుర్వేదం పూర్తి చేసిన వారిని పరిస్థితి ఇలాగే ఉంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉద్యోగ అవకాశాలు...

• వివరాలు 2లో

## పన్నులు చెల్లించి.. వడ్డీ నుంచి విముక్తి పొందండి



**కర్నూలు కార్పొరేషన్. ఆగస్టు 31. ప్రభాతవార్త.**
నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ప్రజలు తమ ఆస్తి పన్నులు, కొళాయి చార్జీలు అలాగే వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ రుసుముల బకాయిలను సత్వరమే చెల్లించి, వడ్డీ నుండి విముక్తి పొందాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 30, 2025 లోగా చెల్లించే వారికి అపరాధ రుసుము నుండి మినహాయింపు లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే ఆలస్యం చేసిన పక్షంలో అపరాధ రుసుము వసూలు చేయడమే కాక, చట్టపరమైన చర్యలు కూడా తీసుకోబడతాయి అని ఆయన హెచ్చరించారు. పన్నులను పురమిత్ర యాప్, సమీప సచివాలయాలు, ఆన్‌లైన్ సేవా కేంద్రాలు, లేదా నగరపాలక సంస్థ కార్యాలయంలో చెల్లించే సౌకర్యం ఉందని కమిషనర్ వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నగర అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని కమిషనర్ విశ్వనాథ్ పిలుపునిచ్చారు.




# స్త్రీ శక్తితో మహిళలకు రాష్ట్రంలో పెద్దపీట-ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి



- : కూటమి ప్రభుత్వంలో ఆర్థిక అభివృద్ధి మహిళలకే సాధ్యం..
- : ఆత్మకూరు పట్టణంలో నియోజకవర్గ స్థాయిలో స్త్రీ శక్తి కార్యక్రమం విజయవంతం
- : 419 మహిళ పొదుపు సంఘాలకు రూ.52.28కోట్ల రుణాలు మంజూరు
- : సూపర్‌సిక్స్ పథకాలు సూపర్‌హిట్‌గా అమలు
- : రాష్ట్రంలో యువతకు 4లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించాం..
- : నిరుద్యోగులకు ప్రతినెల రూ.3వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తాం..
- : నవరత్నాల పేరుతో వైసిపిని నమ్మి మోస పోయింది చాలు..
- : త్వరలో మహిళ శక్తి పథకం 16సం॥ నుంచి 59సం॥ మహిళలకు రూ.1500లు
- : ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆదర్శంగా నిలచింది
- : రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డిఎస్సీ ఉద్యోగులు, మహిళలు..

**ఆత్మకూరు, ఆగష్టు31, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఆర్.ఆర్.కన్వర్షన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన స్త్రీ శక్తి కార్యక్రమానికి వేలాది మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి ఎంఎల్ఏ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం మెగా డిఎస్సీ లో నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన విజేతలకు ఎంఎల్ఏ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదిటి సారిగా మహిళలు స్త్రీ శక్తి కార్యక్రమానికి తరలి రావడం ఇదే మొదటి సారని తెలిపారు. మహిళ సంక్షేమం కోసం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వంలో మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని పొదుపు సంఘాలకు ప్రభుత్వం అమలు చేసే రుణాలను అందించే విదంగా కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో సూపర్‌సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా అమలు అవుతున్నాయని వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో నవరత్నాల పేరుతో మహిళలను మోసం చేసిన చరిత్ర ఆపార్టీకి దక్కిందని గుర్తు చేశారు. మహిళలను నమ్మి మోసపోవద్దని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాది పాలనలో తల్లికి వందనం పథకంతో చదువుకున్న ప్రతి విద్యార్థికి రూ.15వేలు, మహిళలుకు ఉచిత బస్సు ప్రయాణం ఏడాదికి 3 సీలిండర్లు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో యువతి, యువకులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4లక్షల ఉదో ్యగ అవకాశాలు కల్పించిన చరిత్ర కూటమికి దక్కిందని గుర్తు చేశారు. మిగిలిన నిరుద్యోగులకు రూ.3వేలు నిరుదో ్యగ భృతి అందించే విదంగా కృషి చేస్తున్నామని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలో మరో పథకం అమలు కాబోతుందని మహాశక్తి పథకం ద్వారా 16సంవత్సరాలు నుంచి 59 సంవత్సరాలు ఉన్న మహిళలకు నెలకు రూ.1500లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏడాదిలో నియోజకవర్గంలో రైతన్నలకు సంవృద్ధికిగా సాగునీరు అందించి గ్రామ గ్రామన సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి 2సెంట్ల స్థలం, పక ్క గృహం మంజూరు చేసే విదంగా కూటమిప్రభుత్వం ఉందని అన్నారు. ఒక సారి అవకాశం ఇచ్చిన జగన్‌కు శిల్పా చక్రపాణిరెడ్డిల పనితరం చూశారు. ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు వరిగింది ఏమిలేదని విమర్శించారు. నియోజకవర్గ స్థాయిలో 419 పొదుపు సంఘాలకు రూ.52.28కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. మహిళలకు ఏ సమస్య వచ్చిన ఆడపడుచులకు అండగా ఉండి నియోజకవర్గంలో పెద్ద అన్నగా ఉంటూ మహిళల సంక్షేమం కోసం అన్ని విదాలుగా పాటుపడుతూ ఏ సమస్య వచ్చిన తలుపు తట్టిన ప్రతి చెల్లెమ్మకు కష్ట సుఖలను పరిష్కరించే విదంగా నియోజకవర్గంలో అండగా ఉంటానని మహిళలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం బిజెపి ఇంచార్జి మోమిన్ షాభన, మాజీ ఎంపిపిలు చంద్ర సీతామహాలక్ష్మి, అన్నరపు శేషమ్మ, సౌజన్య, నందిపాటి సుమతి, చింతం నాగమణి, మాజీ జడ్పిటిసి ఈశ్వరమ్మ, మహాశక్తి కన్వీనర్ మహనంది గంగాదేవి, సభ్యులు ఉమాదేవి, శిరిష, షామిన్నిసా, పద్మాజ, టిడిపి మహిళ అధ్యక్షురాలు సరోజ, తిరుమలదేవి, శశికళ, కేసికేనాల్ రాష్ట్ర చైర్మన్ బన్నూరురామలింగారెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు యుగందర్‌రెడ్డి, అన్నారపు శేషిరెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షులు రవీంద్రబాబు, సీనియర్ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, శ్రీశైలం మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, వెలుగోడు మండల అధ్యక్షుడు కలం, బండిఆత్మకూరు మండల అధ్యక్షుడు కృష్ణరెడ్డి, మహనంది మండల అధ్యక్షుడు శివశంకర్, ఆత్మకూరు టిడిపి నాయకులు మహనంది రాజేంద్రారెడ్డి, విఆర్ఎస్సీ ప్రాజెక్టు చైర్మన్ పోచమల్లికార్జునరెడ్డి, రవినాయక్, దినకర్, వెంకట్రావు, సింగిల్ విండో చైర్మన్ షాబుద్దిన్, రమణ, మహిళలు, టిడిపి నాయకులు, మెప్మా అధికారులు టిఎంసి వెంకటేశ్వర్లు, సీఈఓ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.






# చదువులు బారెడు.. జీతాలు జానెడు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తక్కువ ఉన్నాయి, ఉన్నా ఆరకోరే, ఇదిలా ఉంటె నర్సింగ్, జి. ఎన్. ఎమ్ ఎ.ఎన్.ఎం, డి. ఫార్మ్, బి పార్మసీ, ఎం ఫార్మా పూర్తయిన వారి పరిస్థితులు భిన్నంగా ఏమి లేవు. ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు . ఇక ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగాల్లో చేరితే చాలి చాలని జీతాలు పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. ఏళ్ళ తరబడి పని చేసినా జీతాలు పెంచరు. ఏళ్ళ తరబడి గొడ్డు చాకిరిచేయాల్సి వస్తుంది. నర్సింగ్స్, జి.ఎన్.ఎమ్, ఎ. ఎన్. ఎమ్ కోర్సులు చేసిన వారు ప్రైవేట్ ఆస్పత్రులలో ద్యోగాలు చేస్తూ లైంగిక వేదింపులు సైతం ఎదుర్కోవాల్సి వస్తుంది. డాక్టర్లు, యాజమాన్యాలు నుండి వేదింపులు ఎదురవుతునే ఉంటాయి . గత్యంతరం లేక కుటుంబాల పోషణకోసం భరించాల్సి వస్తుందనే వారు ఆరోపిస్తున్నారు. కర్నూలు జిల్లాలోనూ ఈ పరిస్థితులు చాలా ఆస్పత్రుల్లో నెలకొన్నాయి. పదోతరగతి, ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ చదివిన వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంది. డిగ్రీ చదివిన వారు కూడా ఉద్యోగాలు రాక ప్రైవేట్ సంస్థల్లో 7వేల నుంచి 10 వేల జీతానికే పని చేయాల్సి వస్తుంది. దినసరి కూలీల కంటే అధ్వాన్నంగ దయనీయంగా జీవనం వెల్లదీస్తున్నారు. ఏడాదిన్నర క్రితం టి.డి.పి, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల్లో నిరుద్యోగ యువతకు నెలకు 4 వేల రూపాయల చొప్పున నిరుద్యోగభృతి అందజేస్తామని హామి ఇచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నకూటమి సర్కారు అమలు చేయక పోవటాన్ని నిరుద్యోగ యువత ప్రశ్నిస్తున్నది.. బి.టెక్ పరిస్థితులు దారుణం . యం.టెక్, బి.టెక్ ల పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఈ కోర్సులు చదివిన వారికి ఉద్యోగాలు గ్యారెంటి అని, లక్షల్లో జీతాలు వస్తాయని పిల్లలు, తల్లి తండ్రులు నమ్మేవారు, పరిస్థితులు అందుకు వేరేగా తయారవుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఎ ఐ) వచ్చాక అందరిలోనూ ఆందోళన నెలకొన్నాయి, ఏ. ఐ రాకతో సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు డోకా ఉండదని ఇంకా పెరుగుతాయని, లేదా తగ్గుతాయని రెండు వాదనలు వినిపిస్తున్నాయి . ఏది ఇప్పుడప్పుడే చెప్పలేని పరిస్థితులు ఉన్నాయి. యం.టెక్, బి.టెక్ చదువులు పూర్తి చేయాలంటే ఒకటి తరగతి నుండి ఈ కోర్సు లు పూర్తి చేయాలంటే అన్ని ఖర్చులు కలుపుకుని 30 నుండి 40 లక్షలు అవుతుంది. వీరు కోర్సు పూర్తి చేసేలోపు ఆయా యూనివర్సిటీలు, కాలేజీలలో ఆయా సంస్థలు జరిపే క్యాంపస్ సెలెక్షన్స్ సెలెక్ట్ అయితే మంచి ప్యాకేజీలతో ఉద్యోగాలు సంపాదిస్తారు. లేకపోతే పట్టాలు తీసుకొని భయటికి వస్తే ఇక అంతే ఆ పిల్లల పరిస్థితి వర్ణానాతీతం. రూ 10 వేలకు, రూ 15 వేలకు మహా అయితే 30 వేలతో ఉద్యోగాల్లో చేరాల్సి వస్తుంది. 3, 4 ఏళ్ళు దాటితే ఆ ఉద్యోగాలు కూడా రాని పరిస్థితి. ఏళ్ళ తరబడి కోచింగ్ తీసుకున్న ఉద్యోగాలు దొరకని పరిస్థితి. బ్యాక్ డోర్ రిక్రూట్ మెంట్ పేరిట 3 నుంచి 5 లక్షలు తీసుకుని ఉద్యోగాల్లో చేర్చుకుంటున్నారు. ఐదారు నెలల తర్వాత వారిచ్చిన డబ్బుతోనే వారికి జీతాలు ఇచ్చి పలు కారణాలతో ఉద్యోగాలనుంచి తీసేసి మోసం చేస్తున్నారు. ఆయా కంపెనీలు ఉన్న ఉద్యోగులను భారీగా తొలగిస్తున్నాయి. కొన్ని కంపెనీలు భారీగ రిక్రూట్ చేసుకుంటున్నాయి. ఏది ఏమైనా యం.టెక్, బి.టెక్ చేసిన నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటూ హాస్టళ్ళలో ఉంటూ భవిష్యత్తు పై ఆశపెట్టుకుని ఎదురు చూస్తున్నారు. కర్నూలు, రాయలసీమ ఇతర జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ ఇతర జిల్లాల నుంచి లక్షలాది మంది హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాలకు వెళుతున్నారు. ఒక్క హైదరాబాద్ లోనే దాదాపు 2 లక్షల మంది కోచింగ్ తీసుకుంటా హాస్టల్లో ఉంటున్నారని అంచనా. ప్రభుత్వాలు ... కార్పోరేట్ కంపెనీలకు ఊతం ఇవ్వటం వల్లే ఈ పరిస్థితులు నెల కొంటున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. కనీస వేతనాలు అమలు చేయాల్సిన లేబర్ అధికారులు కార్పోరేట్ కంపెనీల నుండి లక్షలాది రూపాయలు లంచాలు దండుకుంటున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఆ కంపెనీల వైపు చూడటం లేదని విమర్శలున్నాయి. యం.టెక్, బి.టెక్ ల పరిస్థితి దినసరి కూలీల కన్నా అధ్వాన్నంగా ఉన్నాయని కొన్ని సర్వే సంస్థలు వెల్లడిస్తున్నాయి. నగరాల్లో ఒక కుటుంబ కనీసం 50 వేల నుండి లక్ష రూపాయలు. అవసరమని టెక్ కుటుంబాలు పేర్కొంటున్నాయి. ఈ పరిస్థితులు చక్కబడాలంటే ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి చర్యలు చేపట్టాలని కోరుతున్నాయి. లేని పక్షంలో నిరుద్యోగ యువత కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయనే నగ్నసత్యాన్ని ప్రభుత్వం గుర్తించాల్సి ఉంటుంది.

# నేడు దేవనకొండకు ఎంపీ బస్తిపాటి నాగరాజు రాక

**దేవనకొండ, ఆగష్టు31, ప్రభాతవార్త ;**
మండలకేంద్రమైన దేవనకొండలో సోమవారం జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొంటున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ ఆదివారం తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడతారన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు.

# వినాయకుని లడ్డు కైవసం చేసుకున్న యువ నాయకుడు

**: 38.500 వేలకు వేలంపాటలో కైవసం**

**చిప్పగిరి, ఆగష్టు 31, ప్రభాతవార్త ;**



మండలంలోని దౌల్తాపురం గ్రామంలో వినాయక చవితి పండుగ పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన వేలం పాటలో 38.500 వేలకు వినాయకుని లడ్డును కైవసం చేసుకున్నట్లు ఆ గ్రామ వైఎస్ఆర్సిపి సీనియర్ యువ నాయకుడు శేఖన్న పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ పురాతన సాంప్రదాయ పద్ధతిగా వస్తున్న వినాయక చవితి లడ్డు వేలం పాటలో ఈ సంవత్సరం తాను కైవసం చేసుకున్నట్లు తెలియజేశారు. గ్రామంలో పసిడి పంటలు మెండుగా పండి పిల్లాపాపలు ఆరోగ్యంగా ఉండాలని వినాయకుని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద శేఖన్న, కట్ట కింద గుల్లేకులమల్లికార్జున, లక్ష్మీదేవి, మల్లికార్జున, సుధా, లక్ష్మీపతి, బొల్లేని బంగారప్ప,పాల్గొన్నారు.

# తహశీల్దార్ మల్లిఖార్జునసేవలు ఎనలేనివి

**రుద్రవరం, ఆగష్టు 31, ప్రభాతవార్త ః**



రుద్రవరం మండల తహశీల్దార్‌గా విధులునిర్వహిస్తు పదవి విరమణ చేసిన మల్లిఖార్జునరావు సేవలు ఎనలేనివని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీకన్యకాపరమేశ్వరీ ఫంక్షన్‌హాల్‌లో పదవి విరమణ సందర్భంగా తహశీల్దార్ మల్లిఖార్జునరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్ హాజరయ్యారు. ఈసందర ్భంగా పలువురు నాయకులు అధికారులు మాట్లాడుతూ మల్లిఖార్జునరావు రుద్రవరం మండలంలో ఆర్ఐగా, డిప్యూటి తహశీల్దా ర్‌గా, ప్రస్తుతం తహశీల్దార్‌గా విధులు నిర్వహించి ఇక్కడి ప్రజలతో మంచి స్నేహ సంబంధాలు కలిగి ఉన్నారన్నారు. ఆయన రైతులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ భూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు మంచి గుర్తింపుపొందారన్నారు. ఆయన చేసిన సేవలు మరువరానివి అన్నారు. అనంతరం అయాశాఖలకు చెందిన అధికారులు, నాయకులు, రెవిన్యూసిబ్బంది శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ మహమ్మద్ రఫీ, మండల వ్యవసాయ అధికారిని సుమతి, ఎంఈఓ-2 లక్ష్మీ, వ్యవసాయ విస్తరణాధికారి రాజు, ఎర్రగుడిదిన్నె పశువైదా ్యధికారి మనోరంజన్ ప్రతాప్, మండల టిడిపి కన్వీనర్ ఎల్‌వి రంగనాయకులు, మాజీ జడ్పీటిసి డిఏ నరసింహారావు, మాజీ సర్పంచ్ పోలా గురుమూర్తి, మండల టిడిపి సీనియర్ నాయకుడు జంగా పెద్ద పుల్లారెడ్డి, మండల టిడిపి కార్యదర్శి అల్లడి చంద్రశేఖర్, మండల టిడిపి కోశాధికారి టి కొట్టాల కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు బాలరాజు, పేరూరు రామనాథరెడ్డి, ఎల్లావత్తుల సర్పంచ్ చంద్రమోహన్, బీరవోలు లక్ష్మీకాంత్, కోటకొండ జంగిటి రాజు, చిలకలూరు ముల్లా రజాక్, శ్రీరంగాపురం నరసింహారెడ్డి, పలువురు అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు రూ.20 వేలు విరాళం

**మంత్రాలయం, ఆగష్టు31, ప్రభాతవార్త;**



నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని వినాయక మండపాలకు టీడీపీ సీనియర్ నాయకులు పన్నగ వెంకటేష్ రూ.20 వేలు ఆదివారం విరాళంగా అందించారు. ప్రతి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలతో ఆశీర్వదించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిన్న భీమన్న, వట్టెప్ప, నరసింహులు, యోబు, గణేకల్ రఘు, అండే హనుమంతు, సున్నం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నంద్యాల జిల్లాలోనే కొనసాగించాలి

**- బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగం వీరయ్య**

**దేవనకొండ, ఆగష్టు31, ప్రభాతవార్త;**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవసా ్థం నంద్యాల జిల్లాలోనే కొనసాగించాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగం వీరయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం శ్రీశైలంలో ఉండడం ప్రజలు, భక్తులు ఎంతో అదృష్టం చేసుకున్నారన్నారు. శ్రీశైల క్షేత్రాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని చూస్తున్నారని, గతంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే శ్రీశైలం ఉండేదన్నారు. యదావిధిగా నంద్యాల జిల్లాలో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మార్కాపురం జిల్లాలో విలీనం చేయరాదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి శ్రీశైల క్షేత్ర సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి నంద్యాల జిల్లాలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# గుండెపోటుతో పారిశుద్ధ్య కార్మికుడి మృతి

**- మృతుడి కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్**

**మంత్రాలయం, ఆగష్టు31, ప్రభాతవార్త;**



మండలంలోని మాలపల్లి గ్రామంలో గుండెపోటుతో పారిశుద్ధ్య కార్మికుడు ఆదివారం మృతిచెందాడు. వివరాల మేరకు.... గ్రామానికి చెందిన తిక్కన్న(55) అనే పారిశుద్ధ్య కార్మికుడు విధి నిర్వహణలో భాగంగా డ్రైయినేజీ కాలువలు శుభ్రం చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. సా ్థనికులు గమనించి కార్మికుడిని పరిశీలించగా అప్పటికే మృతిచెందినట్లు తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికుడు గుండెపోటుతో మృతిచెందడంతో ప్రభుత్వం కార్మికుని కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం మంజూరు చేయాలని సీపీఐ నాయకులు భాస్కర్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కోమల వైకుంఠన్‌కు ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్ అఫ్ ది అవార్డ్

**ఆళ్లగడ్డ, ఆగష్టు 31, ప్రభాతవార్తః**



అహోబిలం మలోలన్ టూర్స్ అండ్ రిలీజియస్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న కోమల వైకుంఠన్‌కు ఉమెన్ ఎంటర్ ప్రైన్యూర్ అఫ్ ది అవార్డ్ అందుకుంది. ఆదివారం చెన్నైలో జరిగిన సౌత్ ఐకానిక్ అవార్డ్స్‌లో పాల్గొని అవార్డ్ పొందింది. 2012లో అహోబిలంలో స్థాపించిన మలోలన్ టూర్స్ అండ్ రిలీజియస్ సర్వీసెస్ సాంప్రదాయ విలువలను కాపాడుకుంటూ అధ్యాత్మిక పుణ్యక్షేత్ర యాత్ర సేవలు అందించడంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. నాయకత్వంలో సంస్థ విశ్వాసం, భక్తి, సేవా నాణ్యతలో ఆమె అనన్యస్థాయికి ఎదిగింది.

# తిరిగిరాని లోకాలకు స్వచ్ఛంద సేవకుడు..

- మదర్‌థెరిస్సా పేరుతో స్వచ్ఛంద్ర సేవలు.. - లెక్కలేని సార్లు రక్తదానం..గుండెపోటుతో బందేనవాజ్ మృతి.. - సాతనూరు గ్రామంలో అములుకున్న విషాదఛాయలు..

**సాతనూరు (కోసిగి), ఆగస్టు 31, ప్రభావార్త :**



నేటి రోజుల్లో ఎవరికైనా సహాయం చేయాలంటూ ముందుకు రావడం ఇష్టం ఉండదు. ముఖ్యంగా ఆపదలో రక్తదానం చేయాలంటే చాలా మంది అవస్థలు పడుతుంటారు. ఇలాంటి వారు అరుదుగా ఉంటారు. వారిలో సాతనూరు గ్రామానికి చెందిన బందేనవాజ్ ఒకరు.. ఎవరికైనా ఆపద వచ్చిందంటే అక్కడ వెంటనే ప్రత్యక్షమై తనకు ఉన్న దానిలో సాయం చేసే రకం ఈ నవాజ్..ముఖ్యంగా మదర్ థెరిస్సాలాంటి వ్యక్తి పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఎన్నో ప్రయోజన కార్యక్రమాలను చేపట్టడంతో పాటు లెక్కలేని సార్తు రక్తదానం చేసాడు..అయితే అలాంటి బందే నవాజ్ సేవలు మూగబోయాయి. గుండేపోటుతో ఆదివారం తెల్లవారుజామున తిరిగిరాని లోకాలకు వెళ్లాడు. తుంగభద్ర నది తీరంలో మండల కేంద్రమైన కోసిగికి అలా దూరంలో కర్ణాటక సరిహద్దులో ఉన్న సాతనూరు గ్రామానికి చెందిన బందే నవాజ్(40) స్వచ్ఛంద సంస్థను స్థాపించి నిత్యం గ్రామంలో నిరంతర సేవలను అందించేవాడు. ముఖ్యంగా హిందూపురంఎంఎల్‌సి, ఐజి ఇక్బాల్‌తో సత్సంబందాలు ఏర్పరుచుకుని తన గ్రామానికి అవసరమైన పనులను చేయించుకునేవాడు. అంతేకాక ఎక్కడైతే ఆర్తులు ఉన్నారో ఈయనే గుర్తుకు వచ్చేవారు. దీంతో నవాజ్ అన్నా అని పిలవగానే వెంటనే స్పందించి వారి అవసరాలను తన వంతుగా తీర్చేవాడు. గ్రామంలోని అందరి తలలో నాలుకలా ఉంటూ ప్రతి ఆపదలో ఆదుకునే నవాజ్ పలు కార్యక్రమాల్లో ముందుండి సేవలు చేసేవాడు. ఇటీవల కాలంలో టీవీ సీరియల్‌ల్లో నటిస్తునే, సినిమాల్లో కూడా ప్రయత్నాలు చేసేవాడు. తన ఊరు తన తల్లి అంటూ గ్రామంలో ఏది జరిగినా ముందుండి నడిపించే వాడు.

**కొసమెరుపు :-**

అకాల మృతి చెందిన బందే నవాజ్ భార్య రుక్సానా బేగం ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సీలో 84 మార్కులు తెచ్చుకుని ఎస్‌జిటిగా టీచర్ జాబ్ సాధించుకున్నారు. ఉద్యోగం వచ్చిన సంతోషం నిలువక ముందే తన భర్త తన కళ్లెదుటే మృతి చెందడంరుక్సానా బేగం తన భర్త మృతిని తట్టుకోలేక పోతున్నారు. ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు చిన్న పిల్లలు ఉనార్నరు. ఈయన మృతి పట్ల పలువురు రాజకీయ నేతలు, వివిధ పార్టీల నాయకులు వేర్వేరుగా తమ సంతాపాన్ని ప్రకటించారు.

# ఆత్మకూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారిగా బట్టు అంకన్న

: జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో అధికారికంగ నియామకం : వై.వి సుబ్బారెడ్డి పదవి విరమణ కావడంతో ఆ స్థానంలో అవకాశం : వసతి సంక్షేమ గృహాల అభివృద్ధికి కృషి చేస్తా : విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా చొరవ

**ఆత్మకూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త :**



సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిగా వేల ్పనూరు వసతి గృహంలో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న బట్టు అంకన్నను ఆత్మకూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారిగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఆదివారం జారీ చేశారు. ప్రస్తుతం ఆత్మకూరు సాంఘిక సంక్షేమ శాఖ అధికారిగా విధులు నిర్వహస్తున్న వైవి.సుబ్బారెడ్డి పదవి విరమణ కావడంతో ఆ స్థానం ఖాళీగా ఉండడంతో జిల్లా కలెక్టర్ మరోకరికి అవకాశం కల్పించారు. సహాయ సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో వసతి గృహాలలో విద్యను అభ్యశిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలియజేశారు. వసతి సంక్షేమ గృహాలలో విద్యార్థులకు కావాల్సిన సంక్షేమ అభివృద్ది చేస్తూ ప్రతి విద్యార్థికి వసతి గృహాలలో నాణ్యమైన బోజనం, ప్రభుత్వం అమలు చేసే పౌష్టిహాకరం, విద్యను విద్యార్థులకు అందించే విదంగా కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి ఆత్మకూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారిగా బాధ్యతలు అప్పగించిన జిలా కలెక్టర్ రాజకుమారి గణియాకు సంక్షేమ శాఖ, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహానందిలో ఘనంగా నిమజ్జనం

**మహానంది, ఆగష్టు 31, ప్రభాతవార్త ః**



మహానంది పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వినాయకచవితి పర్వదినం సందర్భంగా మహానంది మండలంలోని అని ్నగ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. అయితే కొన్ని గ్రామాల్లో మూడు రోజులకు నిమజ్జనం చేశారు. మహానంది పుణ్యక్షేత్రం, శ్రీనగరం, తిమ్మాపురం గ్రామాల్లో ఐదు రోజుల పాటు ఏర్పాటు చేశారు. మహానంది పుణ్యక్షేత్రంలో ఏర్పాటుచేసిన గణనాథునికి ఈవో శ్రీనివాసరెడ్డి అదేశాల మేరకు వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతరామ్‌బట్, హనుమంత శర్మ, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడి గ్రామోత్సవం నిర్వహించి సమీపంలోని తెలుగుగంగ, ప్రధాన కాల్వలో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అసంఘటిత కార్య క్రమాలు జరగకుండా ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి సిబ్బందితో చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో ఏఈవో మధు, సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, నీలకంఠం రాజు, సుబ్బారెడ్డి, మల్లయ్య, దేవస్థాన సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి భీమా రూ 4.75 లక్షలఅందచేత

**ఎమ్మిగనూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు మండలం కే తిమ్మాపురం గ్రామం నందు బి మహాలక్ష్మి గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో సరళ స్వధన్ పాలసీని తీసుకోవడం జరిగింది. ఈ పాలసీ మృతి రాలు తీసుకోవడం ద్వారా మరణం తర్వాత ఆమె భర్తకు రూ 4 లక్షల 75 వేల రూపాయలు బీమాను ఆదోని బ్రాంచ్ మేనేజర్ సి ఆర్ రామానుజన్ నేరుగా వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ బి మహాలక్ష్మి గారు 2023వ సంవత్సరం పాలసీని తీసుకోవడం జరిగింది. సంవత్సరానికి 5000 రూపాయలు చెల్లించడం జరిగింది. అలా రెండు కంతులు మాత్రమే అనగా 10,000 మాత్రమే చెల్లించడం జరిగింది. అయితే అకాల మరణం చేత ఆ కుటుంబ సభ్యులకు భీమా మొత్తాన్ని అందజేయడం జరిగింది. మేనేజర్ అక్కడున్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లైఫ్ ఇన్సూరెన్స్ అనేది తప్పనిసరిగా చేసుకొనడం ద్వారా కుటుంబానికి ఎంతో భరోసా భద్రత ఉంటుందని తెలిపారు. మేనేజర్ తో పాటు వారి సిబ్బంది డెవలప్మెంట్ మేనేజర్ చంద్రశేఖర్ అలాగే అడ్వైజర్ ఆనంద్ గారు ఉన్నారు.

# హెల్త్ కేర్ హాస్పిటల్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**హోళగుంద, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన హోళగుంద స్థానిక పాత పోలీసు స్టేషన్ వెనుక నూతన హెల్త్ కేర్ హాస్పిటల్‌ను వైసీపీ మండల కన్వీనర్ షఫియుల్లా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివారం హాస్పిటల్ ప్రారంభోత్సవానికి స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అనుభవం కలిగిన మహిళా వైద్యురాలు డాక్టర్.ఫౌజియ మండలంలో వైద్య సేవలు అందించడం హర్షదగ్గ విషయం అన్నారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు తెలిపారు గ్రామంలోని మహిళా డాక్టర్ అందుబాటులో ఉండడంతో మహిళలకు చిన్నారులకు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు - డీఎస్పీ రామాంజినాయక్

- వెలుగోడులో ప్రశాంత వాతావరణ
- సోషల్ మీడియలో ఇతరుల మనోభావాలను భంగం కలిగించే వారిపై చర్యలు

**వెలుగోడు, ఆగష్టు31, ప్రభాతవార్త :**



వెలుగోడు పట్టణంలో ఎవరైన అసత్య వదంతులు సృష్టించినా, పుకారులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ తెలిపారు. అదివారం వెలుగోడు పోలీస్ స్టేషన్ యందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ వెలుగోడు పట్టణంలో వినాయక చవితి సందర్భంగా మూడవ రోజు గణేష్ నిమర్జనం రోజు ఇరువర్గాలలో సమన్వయ లోపం వల్ల చిన్న సమస్య తలెత్తిందన్నారు. సమస్యను కర్నూలు డీఐజీ, కలెక్టర్, ఎస్పీలు సమస్య పరిష్కారం చేయడం జరిగిందన్నారు. వెలుగోడు పోలీసుల అదుపులో ప్రశాంత వాతావరణంలో ఉందన్నారు. ఇతరుల మనోభావాలకు భంగం, కించపరచే విధంగా సోషల్ మీడియాలలో పోస్టు చేసిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి చిన్న సమస్య ఉన్న పోలీసు వారి దృష్టి తీసుకోనిరావాలని దానిపై తగిన చర్యలు పెట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వెలుగోడు ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీలో ఉర్దు రిజర్వేషన్‌లో పుస్తెల మేఘన కీర్తికి ఉపాధ్యాయ అవకాశం

: తల్లికళను నిజం చేసిన కూతురు : వెంకటాపురం గ్రామంలో కిరాణం షాఫ్ నడుపుతు చదువుకు ప్రోత్సహం : చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన మేఘన కీర్తి : ఎలాంటి శిక్షణ లేకుండానే సొంతంగా మెగా డిఎస్సీలో ఉద్యోగం : నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచిన మేఘన కీర్తి

**ఆత్మకూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త :**





రెకాడితే డోకాడని పేదరిక జీవితాలో చిదికి పోతున్న ఎంతో మంది ఆశలు నిరాశాలుగానే మిగిలిపోతున్నాయి. మరికొని జీవితాలలో పట్టుదలతో మా పిల్లల భవిష్యత్ మాలాగా ఉండకూడదని ఆశయంతో ఉన్నత చదువులు చదివించి కూలీ పని చేసుకుంటూ జీవనం చేస్తూ పిల్లల భవిష్యత్‌కు ఉన్నత బాటలు వేసే విదంగా తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చలనే సంకల్పం కొందరికి మాత్రమే ఉంటుంది. చిన్న తనంలోనే తండ్రిని పోగొట్టుకోని కూతురు జీవితాని తీర్చిదిద్దాలనే ఆశయంతో ఉర్దు పాఠశాలలో 1వతరగతి నుంచి డిగ్రీ వరకు ఉన్నత చదువులు చదివించి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలనే ఆశయంతో ఎలాంటి శిక్షణ తీసుకోకపోయిన రిజర్వేషన్‌లో మెగా డిఎస్సీలో ఉదో ్యగం సాధించి పుస్తెల మేఘన కీర్తి నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారు. తల్లి ఆశయాని నేరవేర్చి యువతి, యువకులకు ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగం సాధించారు. తల్లి కన్న కలలను నిజం చేసి నేటికి ఆమె తల్లి సుజాత చిన్న కిరాణం దుఖాణం నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నేపధ్యంలోనే మెగా డిఎస్సీలో కష్టపడి చదివి ఉర్దు రిజర్వేషన్‌లో ఉపాధ్యాయురాలుగా మేఘన కీర్తి ఉద్యోగం సాధించి విద్యార్థులకు ఉన్నత చదువులు చెప్పి భవిష్యత్‌లో పాఠలతో ఉన్నత శిఖరాలు చేరే విదంగా ఉపాధ్యాయురాలుగా ముందుకు వెళ్లనున్నారు.

# ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు

**హోళగుంద, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహిస్తున్నట్లు టిడిపి యువ నాయకులు రాజేంద్ర గౌడ్ భువనేశ్వర్ గౌడ్ వీరన్న గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం దర్గా నిర్వాహకులు షాపిర్ ఖాన్ మాట్లాడుతూ శేక్షవలి షాషావలి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులు టిడిపి యువ నాయకుడు రాజేంద్ర గౌడ్ సొంత నిధులతో దర్గాలకు వచ్చే భక్తాదులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆదివారం సందర్భంగా సెలవు దినం కావడంతో ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి అశేషంగా భక్తుల తరలివచ్చి తమ మొక్కుబడును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య బందప్ప సర్దార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో వైభవంగా సాగిన శ్రీ వినాయక నిమజ్జనం

**గూడూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త ః**



గూడూరు పట్టణంలో 5 రోజుల పాటు జరిగిన శ్రీ వినాయక చవితి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా పట్టణంలో మహిళలు అధక సంఖ్యలో తరలొచ్చి వినాయక మండపాల దగ్గర విశేషంగా పూజలు గావించారు. ఆదివారం ఉత్సవాల ముగింపు రోజున ఇక్కడ దాదాపు 50 చోట్ల కొలువుదీరిన శ్రీ గణనాథుల నిమజ్జన కార్యక్రమాలను ఆయా వినాయక భక్త మండలి నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు పట్టణంలో నిమజ్జనానికి గణనాథులను పట్టణ పురవీధుల గుండా శోభాయాత్రల ద్వారా తరలించారు. ఎప్పటిల్లాగా ఇక్కడ కొలువుదీరిన వినాయక విగ్రహాలను సుంకేసుల రిజర్వాయర్‌లో నిమజ్జనంకు తీసుకెళ్లారు. పట్టణ పురవీధుల గుండా సాగిన శ్రీ వినాయక శోభాయాత్రల్లో బొజ్జ వినాయక భక్త మండలి వారు భక్తి శ్రద్ధలతో జై..జై గణేషా అంటూ ఆట,పాటలతో డబ్బు వాయిద్యాలు,బాణ సంచాలతో ఎంతో సరదాలు చేసుకున్నారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ వేడుకలను తిలకించేందుకు ప్రజలు భారీగా తరలొచ్చారు. నిమజ్జన కార్య క్రమాలల్లో కర్నూలు పార్లమెంట్ టీడీపీ కార్యదర్శి చరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కర్నూలు డిఎస్పీ,కోడుమూరు సి.ఐ తబ్రేజ్, ఎస్.ఐలు చిరంజీవి,డి.ఎర్రిస్వామిలుపోలీసులు గట్టి బందో బస్తును ఏర్పాటు చేశారు.

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

**కొత్తపల్లె, ఆగష్టు 31, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని ఎదురుపాడు, దుద్యాల గ్రామాల్లో వినాయక నిమజ్జన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వినాయకచవితి పండుగరోజు నుండి ఐదు రోజుల పాటు మండలంలో విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం అయా గ్రామాల కమిటీ నిర్వాహకులు వినాయకుని లడ్డు వేలం నిర్వహించి, నిమజ్జనం కన్నులపండువగా జరిగింది. వీధుల వెంట భాజభజంత్రీలతో వినాయకున్ని ఊరేగించి దుద్యాల గ్రామ వినాయక విగ్రహాలను భవనాశిలోను, ఎదురుపాడు వినాయక విగ్రహాలను తిమ్మరాజు కుంట చెరువులో నిమజ్జనం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎదురుపాడు రామాలయం తీరు వీది,వినాయకుని లడ్డువేలం పదివేలు పలికింది. లడ్డు వేలం గ్రామానికి చెందిన బంగి ప్రతాప్ అనే యువకుడు వేలం ద్వారా లడ్డు దక్కించుకున్నారు.

# మదనంతపురంలో నలుగురిపై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, ఆగష్టు 31, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని మదనంతపురం గ్రామంలో 29-08-2025న సంధ్య గణేష్ అనే వ్యక్తిపై పాత కక్షలు మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన నాగరి రమేష్, నాగరి రాజేష్, నాగరి శ్రీనాథ్, నాగరి చిన్న కంబగిరి రాముడు అనే నలుగురు రాళ్ళతో, చేతులతో, కాళ్ళతో సంధ్య గణేష్‌ను కొట్టి రక్తగాయాలు చేశారని ఆదివారం కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో సంధ్య గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి వారిపై విచారణ చేస్తున్నామని కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసు తెలిపారు.

# ఉల్లి రైతులను ఆదుకునేందుకు టీడీపీ కృషి

**గోనెగండ్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త :**



ఉల్లి పంటను పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు,సహకారం సంఘం ఛైర్మన్ రామాంజినేయులు,బేతాళ బడేసా, కాంట్రాక్టర్ షేక్షావలి అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన గోనెగండ ్లలోని టీడీపీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఉల్లి రైతుకు ఊరట కల్పించేందుకు గాను ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు.క్వింటం రూ.1200 ప్రకారం కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు.అయితే మార్కెట్ యార్డుకు తీసుకువెళ్లే పంట 2025 ఖరీఫ్ కింద పంట నమోదు చేసి ఉండాలని,బాగా క్యూరింగ్, గ్రేడింగ్ చేసిన ఉల్లి గడ్డలకు మాత్రమే మద్దతు ధర లభిస్తుందని అటువంటి గడ్డలకు మాత్రమే క్వింటం రూ.1200 ధర పలుకుతుందని తెలిపారు.కావున రైతులు జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌వలి,మార్కెట్ యార్డు డైరెక్టర్ ఫకృద్దిన్, శ్రీధర్, రాంపురం రఫిక్, రమేష్‌నాయుడు, కడపల వెంకటేష్ పాల్గొన్నారు.

# ఇంటిగోడ పెట్టుకునే విషయంలో ఘర్షణ.. - నలుగురిపై కేసు నమోదు

- ఎస్ఐ మహమ్మద్ రఫీ

**రుద్రవరం, ఆగష్టు 31, ప్రభాతవార్త ః**



ఇంటిగోడ పెట్టుకునే విషయంలో ఘర్షణ పడగా నలుగురిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తువ్వపల్లి గ్రామానికి నాగలక్ష్మమ్మ ఆమె భర్త నరసింహులు అదే గ్రామానికి చెందిన పెద్దయ్య, శివ, సురేష్, అంకాలమ్మ అనే వారు గోడ పెట్టుకునే విషయంలో దాడిచేసి రక్తగాయాలు చేశారన్నారు. అలాగే చంపుతామని బెదిరించడంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# ఉల్లిగడ్డలు కిలో రూ.12

**కర్నూలు మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన జేసీ డా.నవ్య..**






**కర్నూలు,ఆగస్టు 31, ప్రభాతవార్త :**
కర్నూలు మార్కెట్ యార్డును జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య సందర్శించి వచ్చిన ఉల్లిగడ్డలను పరిశీలించి కిలో 12 రూపాయలు (క్వింటాలకు రూ1200 )చొప్పున మార్క్ఫెడ్ కొంటుందని రైతులకు తెలియజేశారు. ఆదివారం రాత్రి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య కర్నూలు మార్కెట్ యార్డును సందర్శించి అక్కడ వచ్చిన ఉల్లిగడ్డలను పరిశీలించారు మారెళ్ళ గ్రామం,పెండేకల్లు రెవిన్యూ గ్రామం చెందిన రంగస్వామి 240 సంచులు, సంచి 50 కేజీల చొప్పున తీసుకుని వచ్చారు.అలాగే గూడూరు కి చెందిన నాగరాజు 150 సంచులు 50 కేజీల చొప్పున మార్కెట్ యార్డులో అమ్మకానికి పెట్టారు. జాయింట్ కలెక్టర్ వీరిద్దరితో మాట్లాడుతూ కిలో 12 రూపాయలు క్వింటాలకు 1200 రూపాయలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం తరఫున మార్క్ఫెడ్ ఉల్లిగడ్డలను కొంటుందని వారిద్దరికీ తెలియజేశారు. అందుకు వారిద్దరూ అంగీకరించారు సంచుల్లో మెత్తబడిన ఉల్లిగడ్డలను తీసివేయాలని రైతులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశిస్తూ కర్నూలు మరియు పత్తికొండలలో మూడు కమిటీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు అందులో రెవెన్యూ, హార్టికల్చర్ మరియు మార్కెట్ యార్డ్ తరఫున సిబ్బంది ఉండాలని వీరు రైతుల నుండి వచ్చిన ఉల్లిగడ్డలను పరిశీలించడం, గ్రేడింగ్ చేయడము మరియు లోడింగ్ అన్ లోడింగ్ కార్యక్రమాలు చూసుకోవాల్సిందని ఆదేశించారు. మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి మరియు మార్క్ఫెడ్ డిడి గద్వాల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈరోజు వచ్చిన 20 టన్నులు ఉల్లిగడ్డలను విశాఖపట్నం మార్కెట్కు రేపు ఉదయం తరలిస్తామని తెలియజేశారు.

# బలవంతపు భూసేకరణ ఆపాలి

**- జాతీయ రహదారిపై ధర్నా చేపట్టి నిరసన తెలియజేసిన ఆలూరు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే**

**ఆలూరు, ఆగస్టు31, ప్రభాతవార్త;**
రా ష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరిట పవర్ గ్రిడ్ నిర్మాణం కోసం చేస్తున్న సారవంతమైన పంట భూములను బలవంతంగా భూసేకరణ చేయడం ఆపాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మనేకుర్తి గ్రామంలో మనేకుర్తి, హులేబీడు, కమ్మరచేడు రెవెన్యూ భూములలోని పవర్‌గ్రిడ్ బాధితా రైతులకు మద్దతుగా మనేకుర్తి గ్రామంలో జాతీయ రహదారి 167పై పవర్ గ్రిడ్ కంపెనీకి, కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలను అమితంగా ప్రేమిస్తూ భూములపై ఆధారపడి జీవిస్తున్నామని, ఈ భూములు పోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని చెబుతున్నా ప్రభుత్వం మొండిగా భూసేకరణ చేయడం దుర్మార్గమన్నారు. ఆర్డీఓ పవర్ గ్రిడ్ కంపెనీకి వత్తాసు పలుకుతూ రైతులు ఒప్పుకుంటే కంపెనీ నుంచి రూ.18 లక్షలు ఇప్పిస్తామని, లేదంటే జనరల్ యాక్ట్ కింద కోర్టు నుంచి రూ.6 లక్షలే వస్తాయని భయభ్రాంతులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. రైతుల చట్టాలను తూట్లు పొడుస్తూ 2013 భూసేకరణ చట్టం ప్రకారం 80 శాతం రైతులు ఒప్పుకుంటేనే పవర్ గ్రిడ్ నిర్మాణం చేపట్టాలన్నారు. సారవంతమైన 191.76 ఎకరాల భూములు కోల్పోతే వారి జీవితాలు నాశనమేనని తెలిపారు. ఇప్పటికైనా రైతుల బాధలను అర్థం చేసుని సాగుకు పనికిరాని చోట భూసేకరణ చేపట్టాలన్నారు. లేనిపక్షంలో రైతులకు మద్దతుగా వైసీపీ పోరాటానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మనేకుర్తి, కమ్మరచేడు గ్రామాల రైతులు, వైసీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, రామాంజనేయులు, ఈరన్న, నాగరాజు, వీరభద్రరెడ్డి, భాస్కర్‌నాయుడు, మండల కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్ వీరేష్, కొట్టాల రాజు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్



**ఆదోని ఆగస్టు 31 ప్రభాతవార్త**
ఆదోని పట్టణంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమం శాంతియుతంగా, ఎటువంటి అంతరాయం లేకుండా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఆదివారం ఆదోని పట్టణంలో జరుగుతున్న గణేష్ నిమజ్జనం కార్యక్రమానికి రూట్ మ్యాప్ మరియు సంబంధించిన ఏర్పాటులను అధికారులతో కలసి ప్రత్యక్షంగా ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం మార్గంలో భద్రతా బలగాల నియామకం, ట్రాఫిక్ నియంత్రణ, రవాణా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, శాంతి భద్రతల నిర్వహణ వంటి అంశాలపై అధికారులు చేపట్టిన చర్యలను ఆయన సమీక్షించారు. ప్రజల భద్రతకు ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే నిమజ్జనం కార్యక్రమం సజావుగా పూర్తవుతుందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు.

# ఊడిన పాఠశాల పైకప్పులు.. విద్యార్థులకు తప్పిన ముప్పు

**- శిథిలావస్తులోఎస్.కొట్టాల ప్రాథమిక పాఠశాల..**
**- ఆదివారం సెలవు కావడంతో తప్పిన ప్రమాదం..**



**ఎస్.కొట్టాల, సాతనూరు(కోసిగి), ఆగస్టు 31, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.. ఎందుకంటే పాఠశాల భవనం శిథిలావస్తుకు చేరడంతో పైకప్పు పెచ్చులన్నీ ఊడి పడిపోతున్నాయి. దీంతో తమ పిల్లలకు ఏదైన జరగరానిది జరిగితే ఎలా అంటూ తల్లిదండ్రులు జంకుతున్నారు.. కాగా తాజాగా ఆదివారం పాఠశాల తరగతి గదుల్లో పైకప్పు పెచ్చులు ఒక్కసారిగి ఊడి పడిపోయాయి.. దీంతో తరగతి గదిలో అంతా పెచ్చులతో చెల్లాచెదురుగా పడ్డాయి.. భారీగా ఈ పెచ్చులు ఊడి పడడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయపడ్డారు.. కానీ ఆదివారం పాఠశాలకు సెలవు ఉండడంతో పిల్లలందరూ ఇళ్లవద్దనే ఉన్నారు..కాగా పెచ్చులు ఊడి పడిన శబ్దానికి అందరు వచ్చి చూడగా భారీగా పైకప్పు సిమెంట్ పెచ్చులు ఊడి పడిన సంఘటనకు భయాందోళన చెందారు..ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 25 మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుతున్నారు.. అందరికి కలసి ఒకే భవనం ఉండడంతోఅందరూ విద్యార్థులు ఒకేచోట కూర్చునే వారు..ఈలాంటి సమయంలో ఈ పైకప్పు సిమెంట్ పెచ్చులు ఊడి ఉంటే తమ పిల్లలపరిస్థితి ఏమై ఉండేదోనని ఆందోళన చెందారు..ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి శిథిలాస్తులో ఉన్న పాఠశాల భవనంపైకప్పుల సిమెంట్ పెచ్చులు ఊడి పడిపోయాయని, నాసిరకంగా భవన నిర్మాణం చేయడంతోనే ఇలా జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. ఈలాంటి ప్రమాదం నుండి బయట పడినందుకు దేవుడికి కృతజ్ఞతలు తెలిపారు.. విద్యాధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టి విద్యార్థులకు ఏలాంటి ప్రమాదం వాటిల్లకుండా చూడాలని కొట్టాల గ్రామస్తులు కోరారు..

# బారీ సెట్టింగులతో గంగమ్మ వడికి చేరిన గణనాదులు





**కోవెలకుంట్ల, అగస్టు 31,ప్రభాతవార్త :**
కోవెలకుంట్ల పట్టణంలోని గననాదులు బారీ సెట్టింగులతో గంగమ్మ వడి చేరారు. ఈ నెల 27న వినాయక చవితి సందర్బముగా కోవెలకుంట్ల పట్టణంలోని దాదాపు 70 విగ్రహాలు ప్రతిష్టించారు. 5 రోజుల పాటు పూజల అనంతరముఆదివారము నిమిజ్జన కార్యక్రమము చేపట్టారు.



అందులో బాగంగా కుందూల నదిలో బారీగా వరద నీరు వస్తుండటముతో భక్తుల సౌకర్యార్థము గ్రామ పంచాయితీ ఈఓ ప్రకాశ్‌నాయుడు కుందూ నది వద్ద ప్రత్యేక ఏర్పాటు చేశారు. దీనితో పట్టణంలో నేలకోల్పిన విగ్రహానలు బారీ సెట్టింగులతో మధ్యహ్నాము నుండిఊరేగిస్తు రాత్రి 8గంటలనుండి కుందూకు విగ్రహాలు చేరడము ప్రారంబించాయి.మొత్తం విగ్రహాలు రాత్రి ప్రొద్దుపోయేదాక కుందూకు చేరాయి. అక్కడ తహశీలుదారు ప్రవన్‌కుమారు,సిఐ హనుమంతునాయక్, యస్ఐ మల్లికార్జునరెడ్డి సార్థర్యంలో నిమజ్జన కార్యక్రమము కొనసాగింది. ఎలాంటి అవాంచనీ సంఘటనలు జరుగకుండా పోలీసులు బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఉల్లిగడ్డలకు మద్దతు ధర వచ్చేలా.. ప్రభుత్వం చర్యలు




**కర్నూలు అర్బన్ ఆగస్టు 31 ప్రభాతవార్త :**
ష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం కర్నూలు మార్కెట్ యార్డు నందు తేది 01.09.2025 నుండి మార్కెఫెడ్ వారు ఉల్లిగడ్డలను క్వింటాలుకు రూ.1,200/మద్దతు ధర (నీతిశీ శ్క్యా) ఒక రకమైన నాణ్యత ప్రమాణం ఉండే ఉల్లిగడ్డలను కొనుగోలు చేయమని కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఆదేశాలు వచ్చినందున ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ యార్డ్ సెక్రటరీ ఆర్. జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున రైతుసోదరులు మీ యొక్క సరుకును గ్రేడింగ్ చేసుకొని ఎలాంటి మురుగులు లేకుండా మార్కెట్ యార్డుకు అమ్మకమునకు తీసుకొని రావలెనని రైతులు తమ వెంట పొలం పాసు పుస్తకము జిరాక్సు, ఈక్రాప్ బుకింగ్, ఆధార్ కార్డు మరియు బ్యాంకు అకౌంట్ పాసుపుస్తకము జిరాక్సు కాపీలను తీసుకుని రావాలని, ఈ విషయాన్ని రైతులు గమనించ వలసిందిగా తెలిపారు.

# గణపతి అయ్యా.. మీకు ఇక సెలవయ్యా..!

**- జైజై గణేషా..బైబై గణేషా..**
**- అంగరంగ వైభవంగా గణనాధుల శోభాయాత్ర..**
**- ఉప్పొంగిన ఆధ్యాత్మిక ఉత్సాహం..**
**- నేత్ర పర్వంగా విఘ్నేశ్వరుడి నిమజ్జనం.**





**కోసిగి, ఆగస్టు 31, ప్రభాతవార్త**
వినాయక చవితి సందర్భంగా గత ఐదు రోజులుగా నిత్యం పూజలు అందుకున్న వినాయకుడు ఆదివారం సాయంత్రం రీవిగా బయలు వెడలే.. ముఖ్యంగా గణపయ్యకు అడుగడుగునా భక్తులు నీరాజనాలు పలికారు.. జై నాయకా..గణపతి అయ్యా..మీకా ఇక సెలవయ్యా అంటూ జైజై వినాయకా.. బైబై గణేషా.. గణపతి బొప్ప మోరియా అంటూ భక్తులు జయ ధ్వనులు పలుకగా గణనాదుడు చల్లంగా గంగమ్మ చెంతకు చేరాడు. ముందుగా మహిళలు భారీ సంఖ్యలో చేరి గణపతికి పూజలు చేసి హారతులను చేపట్టారు. ఈ సందర్భంగా కోసిగిలోని వైఎస్సార్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన గజాననా వినాయక మిత్ర మండలి గణపతి ఎంతో సుందరంగా వెలుగొందాడు.. శ్రీరామ నగర్ వినాయక మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రత్యేకమైన కార్యక్రమాన్ని చేపట్టారు..వినాయక మండలి యువకులకు పాలేగార్ నీలకంఠదొర ప్రత్యేకమైన టీ షర్ట్లను అందించి తన భక్తిని చాటుకున్నారు.. అలాగే వినాయక విగ్రహంను కూడా ఆయనే విరాళంగా అందించారు..అలాగే గీతా మందిరం వారు ఏర్పాటు చేసిన వినాయకుడు ఈ వినాయక మిత్ర మండలి నిర వ్వాహకులు ప్రత్యేకంగా వాయిద్యాలతో ఊరేగింపు పలువురిని ఆకర్శించాయి..అంతేకాక సాంప్రదాయ దుస్తులు ధరించి అందరూ ఏకత వ్వంను చాటుకున్నారు.. అలాగే ఇందులో భాగంగా లడ్డు వేలం, స్వామి వారి చేతిలో టెంకాయ, విగ్రహానికి వేసిన శాలువలను భక్తుల మధ్య వేలం వేసారు..ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతిలను అత్యంత భక్తి పారవశ్యంతో తుంగభద్ర నదికి తరలించారు. దీంతో గ్రామంలో సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే కోసిగిలోని మార్కండేయ వినాయకుడు, ఊరు వాకిలి వినాయక మిత్ర మండలిలు ఏర్పాటు చేసిన వినాయకుడిని భక్తి శ్రద్దలతో నిమజ్జనం చేశారు. పలు వినాయక విగ్రహాలను నిర్వహకులు భక్తిశ్రద్దలతో నిమజ్జనం గావించారు. ముందురోజు స్వామివారి సేవలో పాల్గొన్న వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**పోలీసు బందోబస్తు:**
నిమజ్జనం సందర్భంగా పలుచోట్ల పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమానికి సహకరించారు..కోసిగి సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ హనుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిమజ్జన ఊరేగింపును పర్యవేక్షించారు..

**వినాయక లడ్డు వేలం:**
వినాయక నిమజ్జనం సందర్భంగా శ్రీరామ నగర్ వినాయక మిత్రమండలి ఏర్పాటు చేసిన వినాయకుడి చేతిలోని లడ్డును వేలం వేయగా కోసిగికి చెందిన పాలేగార్ నీలకంఠదొర రూ.50 వేలకు పాట పాడి వినాయకుడి లడ్డును దక్కించుకున్నారు..అలాగే వినాయకుడికి చెందిన కలశాన్ని రూ.35 వేలకు నీలకంఠదొర కైవసం చేసుకున్నారు.. అంతేకాక ఈ ప్రాంతానికి సంబందించి ప్రతిష్టాపన చేసిన వినాయకుడి విగ్రహంను కూడా శ్రీరామనగర్ వినాయక మిత్ర మండలికి విరాళంగా అందించడం జరిగింది..

# లక్ష్మీరెడ్డి మృతి పార్టీకి.. తీరనిలోటు

**- మాజీ ఎమ్మెల్యే గుంగుల బిజేంద్రారెడ్డి**



**రుద్రవరం, ఆగష్టు 31, ప్రభాతవార ః**
వైసీపీ సీనియర్ నాయకుడు డీలర్ యాదగిరి లక్ష్మీరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆళ్లగడ్డ వైసీపీ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదివారం అన్నారు. మండలంలోని యల్లావత్తుల గ్రామానికి చెందిన లక్ష్మీరెడ్డి గత పదిరోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందారన్నారు. ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చుతూ వైసీపీ పార్టీ మీ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. లక్ష్మీరెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్‌లు ఎర్రం నరసిరెడ్డి, గంధం వీర రాఘవరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, గ్రామ నాయకులు పుల్లయ్య, కృష్ణమూర్తి, బాల నరసింహులు, వైసీపీ యువ నాయకులు లింగందిన్నె హరినారాయణ, కోటకొండ సర్పంచ్ దేగాని వెంకటేష్, డి కొట్టాల సర్పంచ్ నరసింహారెడ్డి, సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షుడు ఖాదర్ బాషా, బీరవోలు రాజ్‌కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ .

**: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**



**కర్నూలు ఆగస్టు 31 ప్రభాతవార్త ప్రతినిధి:**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పని సరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.




# ప్రైవేట్ హాస్పిటల్లలో పెరిగిపోతున్న మరణాలు

**కర్నూలు హాస్పిటల్ ఆగస్టు 31 ప్రభాతవార్త :**
యాజమాన్యాలు డాక్టర్లు మరియు సిబ్బంది చేసే నిర్లక్షలకు ప్రైవేట్ ఆసుపత్రులలో అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి ఆర్ఎంపీల వైద్యేతర హాస్పిటల్ యాజమాన్యాల కాసుల వ్యాపారానికి పేమెంట్ కేసులు ,ఆరోగ్యశ్రీ కేసులు అనే బేధం లేకుండా హాస్పిటల్ లో అడ్మిట్ అయిన రోజు నుండి లేని పోనీ పరీక్షలు స్కానింగ్ లు మెడిసిన్ లు అంటూ రోగాన్ని బట్టి 30 వేల నుండి 50 ,లక్ష వరకు దండుకుంటున్నారు గత నెల రోజుల లోపు దాదాపు గా కన్నుల్లో ఉన్నటువంటి కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లలో దాదాపు 12 మంది దాకా చనిపోయి ఉన్నారు కేవలం ఇది నిర్లక్ష్యపు వైఖరితోని అని పేషెంట్ బంధువులు ఆసుపత్రుల వద్ద నిరసనలు తెలిపారు ఇన్ని జరిగినా కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఏ ఒక్క హాస్పిటల్ పై విచారణ జరిపినట్లు కానీ చర్యలు తీసుకున్నట్లు కానీ ప్రజలకు తెలియజేసిన సందర్భాలు లేవు. అలాగే ఆరోగ్యశ్రీలో కూడా పేషంట్ అడ్మిట్ అయిన రోజు నుండి డిశ్చార్జి అయ్యేవరకు వివిధ రకాల ఖర్చులను చూపెడుతూ రోగుల వద్ద అందిన కాడికి డబ్బులు గుంజుతున్నారు ఇక ఇలాంటి ఘటనని నేడు విఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రకాష్ నగర్ నందు చోటు చేసుకుంది నంద్యాల జిల్లా మిడుతూరు మండలం అలగనూరు గ్రామానికి చెందిన 35 అనే మహిళ గ్రామం నుండి కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఉన్న డాక్టర్ రాజశేఖర్ క్లినిక్ సంప్రదించి అపెండిసైటిస్ లక్షణాలతో విఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు పంపించబడింది ఇది ఒక కమిషన్ వ్యాపారం లాగా ఎవరు రెఫర్ చేస్తే వారికి రోగి నుండి వసూలు చేసిన దాంట్లో 30 లేదా 50 అంటూ భాగాలు ఇస్తారు అలా రెఫర్ చేసిన కేసుకు సంబంధించి వచ్చిన రజియా అపెండిసైటిస్ రోగి వద్ద ఆరోగ్యశ్రీలో అడ్మిట్ చేసుకొని సర్జికల్ ప్రొఫైల్ టెస్టులు మెడిసిన్ అంటూ దాదాపు 30 నుండి 50 వేల వరకు వసూలు చేశారని సోమవారం అడ్మిట్ అయ్యాక బుధవారం పర్మిషన్ వచ్చింది అని ఆరోజు ఆపరేషన్ చేసి తరువాత హృదయ సంబంధ లక్షణాలతో ఆయాసం ఊపిరి ఆడటం కష్టంగా ఉంది అంటూ రోగి చెప్పినా డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించరని తద్వారా రోగికి స్ట్రోక్ వచ్చి హార్ట్ ఫెయిల్ అయిందని ఈ విషయం కూడా వారికి చెప్పకుండా వైద్యం చేసి చివరికి శవాన్ని అప్పగించారని బాధితులు ఆరోపించారు ఇక డాక్టర్ విషయానికి వస్తే వి ఆర్ మల్టీ స్పెషాలిటీ ఎండి వాసు రెడ్డి మాట్లాడుతూ ముందుగానే ఆంజియోగ్రామ్ అయింది అని రెండు వాల్స్ బ్లాక్ అయ్యాయని ఈ విషయం ముందే చెప్పమని ఆపరేషన్ అయిన రెండు రోజుల తర్వాత మానిటరింగ్ అంత బాగుందని ఉన్నపళంగా స్ట్రోక్ రావడం తో దానికి చికిత్స చేశామని కానీ పరిస్థితి చేయి దాటి మరణించిందని తెలియచేశారు ఇక ఆరోగ్యశ్రీ లో అడ్మిట్ చేసుకొని డబ్బులు వసూలు చేసిన విషయాన్ని డా వాసురెడ్డి కప్పిపుచ్చే ప్రయత్నం చేశాడు డబ్బులు తీసుకున్న విషయం తనకు తెలియదని కావాలంటే వెనకే ఇస్తానని చెప్పుకొచ్చారు మొత్తానికి తెలిసి తెలియకో ఆరోగ్యశ్రీ రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని సాక్షాత్తు హాస్పిటల్ ఎం డి నే ఒప్పుకున్నారు ఇక ఆరోగ్యశ్రీ శాఖ గారు దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి



# రోడ్డు ప్రమాదంలో.. మహిళ దుర్మరణం



**గూడూరు,ఆగష్టు 31, ప్రభాతవార్త ః**
కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపాడు గ్రామం దగ్గర ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో అరుణమ్మ (40) దుర్మరణం చెందింది. సి.బెళగల్ మండలం పోల్‌కల్ గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి,భార్య అరుణమ్మలు ద్విచక్రవాహనంపై కర్నూలుకు బయల్దేదారు. వీరు పెద్దపాడు గ్రామం దగ్గర ఉన్న మలుపు దగ్గంకు రాగానే ఎదురుగా వస్తున్న ఎపి 39 7875 అనే కారు స్పీడ్‌గా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అరుణమ్మ అక్కడికక్కడే మృతి చెందగా భర్త వెంకటేశ్వరరెడ్డికి గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే కె.నాగలాపురం పోలీసులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం గాయల పాలైన వెంకటేశ్వరరెడ్డిని చికిత్స నిమ్మత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవాన్ని పోస్టు మార్టంకు తరలించారు. అనంతరం కె.నాగలాపురం ఎస్.ఐ శరత్ కుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.